ప్రజల చేతిలో

www.ayudamdaily.com

# ఆయుధం

The Common People's Voice

మంగళవారం | సెప్టెంబరు 01, 2026 | సంపుటి : 7 | సంచిక : 79 | పేజీలు : 2

## ప్రశాంత్‌రెడ్డికి నా ఉసురు తగులుతుంది

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగం



2 లో

# కేసీఆర్ రాజీనామా చేయాలి





### ఆయనకు ఇప్పటివరకు రూ.21 కోట్ల ఖర్చు

- వెయ్యి రోజులు ఫాంహౌస్‌లో ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా?
- రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా అభివృద్ధి చేస్తున్నాం
- మూసీపై వంతెన ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆయుధం: రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించి అనంతరం మాట్లాడారు.

2 లో

**కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి**

కేసీఆర్ 1000 రోజుల్లో ఒక కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలి''

– సీఎం రేవంత్‌రెడ్డి



వివరాలు2లో..

## బీఆర్ఎస్ సమరభేరిని సక్సెస్ చేద్దాం

- 6 గ్యారెంటీలు, 420 హామీల కాంగ్రెస్ బూటకపు పాలనను నిలదీద్దాం!
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆయుధం: కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ ఆర్ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ చేసిన మోసాల పై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట చేపట్టాలి అని అన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరుబాట

- రేపటి నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు
- వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేద్దాం
- కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను, 1000 రోజుల అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత అరూరి రమేష్



ఐనవోలు, ఆయుధం: కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై పోరుబాట చేపట్టనున్నట్లు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత అరూరి రమేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు సెప్టెంబర్ 2వ తారీకు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల విఫల పాలన పై బిఆర్ఎస్ పార్టీ వారం రోజులపాటు నిరసన తెలిపాలని అన్నారు. ఐనవోలు క్యాంప్ కార్యాలయంలో అరూరి రమేష్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రభుత్వం ఏర్పడి చేసిందని తెలిపారు, అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజులు నిండుతున్న సందర్భంగా ఆ పార్టీ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున కార్యాచరణకు సిద్ధమైందని ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు సమాజంలోని అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున వినూత్నంగా తీసుకెళ్లేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టనుంది, అదేవిధంగా వారం రోజులు పాటు జరిగే నిరసనలు ఏ విధంగా జరపాలని నాయకులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ SIR సభ్యత్వ నమోదు ఇంచార్జి మసూద్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లవుల లలిత యాదవ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బండి రజని, తంపుల మోహన్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, తుళ్ల కుమార్, గోధుమల మధు, మాజీ డివిజన్ అధ్యక్షులు నరేడ్ల శ్రీధర్, నేరెళ్ల రాజు, కేతిరి రాజశేఖర్, జైపాల్, వినోద్, మాజీ కార్పొరేటర్ ఆవల రాధికా రెడ్డి, సిరంగి సునీల్, రాజు నాయక్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేపు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ

- నాటి ఉద్యమ సహచరులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తరలిరావాలి
- తెలంగాణ పూర్వ జేఏసీ ఉమ్మడి జిల్లా నాయకుల పిలుపు

హనుమకొండ, ఆయుధం: తెలంగాణ ఉద్యమకారుడు, అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ సెప్టెంబర్ 2న హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో నిర్వహించబడుతున్నదని, నాటి ఉద్యమ సహచరులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు యాది సభలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ పూర్వ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పెద్ది నిర్వహించిన పాత్ర మరువరానిదన్నారు. పోరాటాల పురిటి గడ్డ ఓరుగల్లు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాన్ని గ్రామ గ్రామానికి విస్తరింప చేసిన ఘనత పెద్దికే దక్కుతుందన్నారు. విద్యార్థి ,యువజన, రైతు , ఉద్యోగ కార్మిక, కుల, ప్రజా సంఘాలను ఐక్యపరచి రాష్ట్రాన్ని సాధించే వరకు అకుంఠిత దీక్షతో కృషి చేశారన్నారు. వారి ఆకస్మిక మృతి ప్రచా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ప్రొఫెసర్ సిహెచ్ దినేష్ కుమార్ మాట్లాడుతూ.. పెద్ది నిబద్ధత కలిగిన నాయకుడని, అనేక కష్టాలను ఆటంకాలను ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన మహా నాయకుడన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పోరాటాలలో ముందుండి నడిపిన ఆయన మరణం మనందరిని కలచి వేసిందన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో సమన్వయం చేయడంలో పెద్ది కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రజల కోసం పోరాడిన నాయకులు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉంటారన్నారు. తెలంగాణ ఆకాంక్ష వేదిక నాయకులు ఎన్ . సూరన్న మాట్లాడుతూ తెలంగాణ మలిదశ పోరాటంలో పెద్ది సాహసోపేతమైన పాత్ర నిర్వహించి పెద్దన్నగా నిలిచాడన్నారు. రాష్ట్ర సాధన అనంతరం జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేశారన్నారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్నా అప్పారావు మాట్లాడుతూ పెద్ది యాది సభలో రాజకీయాలకతీతంగా అన్ని ప్రజా సంఘాల నాయకులు, సహచర ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు డాక్టర్ సాధు రాజేష్, జై సింగ్ రాథోడ్, జోరిక రమేష్, మంద వీరస్వామి, డాక్టర్ సూత్రపు అనిల్, భిక్షపతి నాయక్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ వలీవుల్లా ఖాద్రీ, నీలం రాజ్ కిషోర్, డాక్టర్ సురాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.



2 లో

## గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లివ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య



## కామని సారంగం ఉద్యోగ విరమణ

హనుమకొండ, ఆయుధం: ఆర్టీసీ వరంగల్ 1 డిపోలో టిఐ 3 గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కామని సారంగం ఉద్యోగ విరమణ చేశారు. సోమవారం 1 డిపో ఆవరణలో అట్టహాసంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయనకు ఘనమైన వీడ్కోలు పలికారు. నాలుగు దశాబ్దాల పాటు ఆర్టీసీలో వివిధ హోదాల్లో పని చేసిన సారంగం అధికారులు, ఉద్యోగులు, సహచరుల తోపాటు,అందరి మన్ననలు పొందారు. డిప్యూటీ ఆర్ఎం కిషన్ రావు, డిపో మేనేజర్ పి.అర్పిత, సీఐ హిమబిందు, ఎంఎఫ్ ఇ.అమల, సూపరింటెండెంట్ జి.ఎస్ రెడ్డి, పలువురు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది సారంగం సేవలను ప్రశంసించారు. మెరుగైన సేవలు అందించిన ఆయనకు సంస్థ పక్షాన ప్రశంసా పత్రం, మెమెంటో బహుకరించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు, బంధుమిత్రులు అంకితభావంతో విధులు నిర్వర్తించిన సారంగం, ఆయన సతీమణి శారదను పూల బొకేలతో, శాలువాలతో సత్కరించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు ఈ దంపతులను ఆత్మీయంగా పలకరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, ఆర్టీసీ యూనియన్ నాయకులు అనంతుల రవీందర్, డి.కిషోర్, ఎం.రాజు, ఎండి.అనీష్ ఖాన్, పి.అరుణ్ కుమార్, గడ్డం మహేందర్, మైదం శెట్టి సాంబయ్య తదితరులు కామని సారంగమును ప్రశంసలతో ముంచెత్తారు. కుమారుడు డాక్టర్ నరేష్ తల్లిదండ్రుల గొప్పతనాన్ని, వారు పడిన కష్టాన్ని వివరించారు. సౌమ్యుడు, మృదుస్వభావి, మంచికి మారుపేరని అల్లుడు సిహెచ్ రవికుమార్, బావమరిది కూచన లక్ష్మణ్ తెలిపారు.

## పేదలకు మెరుగైన కంటి వైద్యం అందించడమే లక్ష్యం


- ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్, ఆయుధం: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో మహా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 1500 మంది పేద, మధ్యతరగతి ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. కంటి శిబిరాన్ని సుమారు 1500 మంది పేద మరియు మధ్యతరగతి ప్రజలకు పాల్గొని 1000 మందికి పైగా కంటి అద్దాలు అందించి, 100 మందిని కంటి రెటీనా మరియు ఇతర సర్జరీలకై హైదరాబాద్కు తరలించినట్లు తెలిపారు. మొదటి విడత శిబిరం కాశిబుగ్గలో నిర్వహించగా.. 2వ విడత కూడా విజయవంతంగా కొనసాగినట్లు తెలిపారు. మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి అద్దాలు, తదుపరి చికిత్సపై వైద్యుల సూచనలు అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా.. ఆరోగ్యమే మహాభాగ్యంగా.. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలుస్తామని ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. ఈ యొక్క శిబిరానికి సహకరించిన శంకర్ కంటి ఆసుపత్రి సిబ్బందికి క్రీడో లైఫ్ సైన్స్ డైరెక్టర్ ఆలూరు వంశీకృష్ణకి ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, ఎడ్ల అశోక్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్, పుల్లారావు, భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, గుజ్జుల వసంత మహేందర్, నిర్వాహకులు మందా శ్రీనివాస్, కందిమల్ల మహేష్, సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాణా ప్రతాప్ రెడ్డి, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళీకృష్ణ, కర్నె రవీందర్ పూజారి అజయ్ గౌడ్, కోమాకుల నాగరాజు,బైరి నాగరాజు, కనుకుంట్ల రంజిత్, గోకె వెంకటేష్, ఆకుతోట రాజు, బోరిగం నాగరాజు, తాళ్లపల్లి అర్జున్, రఫీ, విప్ప సుధాకర్, బక్కి రంజిత్, షేర్ల అనిల్ పాలకుర్తి శేఖర్, కట్కూరి రాజేష్, సుధీర్, సాయి, కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్, ఆయుధం: చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పెన్షన్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఈ నెల 9వ తేదీ నుంచి 5 కేటగిరీల్లో దరఖాస్తులను ఆహ్వానించింది. నేటితో గడువు ముగియగా.. దరఖాస్తు చేయని వారు ఇంకా ఉండటంతో వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించింది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ప్రాధాన్యం

- పెండింగ్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి
- బల్దియా కమిషనర్ వెంకన్న

2 లో

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి..

- డి.ఆర్. ఓ. వి. రవి కుమార్



**ములుగు, ఆయుధం:** ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**వేలేరు, ఆయుధం:** వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వేలేరు సర్పంచ్ బిల్లా యాదగిరి పాల్గొని రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని.. వేలేరు గ్రామంలో 2152 రేషన్ కార్డులు ఇవ్వడం జర్గుతుందని తెలిపారు. దేశంలోనే సన్నబియ్యం ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అదేవిదంగా గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో అబివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్, జీపీ కార్యదర్శి విజయ, వార్డు సభ్యులు సంధ్య, ప్రవళిక, పర్వి న్, చైతన్య, రణధీర్ రెడ్డి, జావిద్ పాషా, సురేష్, సునీల్, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# సంచార జాతుల విమోచన దినోత్సవం

**ములుగు, ఆయుధం:** ములుగు జిల్లా సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి. రామ్మోహన్ మాట్లాడుతూ, సంచార జాతులు మరియు విముక్త జాతుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సంచార జాతుల ప్రజలు తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతులను చేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం మరియు హక్కులు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాల రాజుకుమార్, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదురుకోళ్ల సదానందం, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల అధ్యక్షుడు బాణాల శంకర్, వీరభద్రీయ కుల సంఘం ములుగు మండల ప్రధాన కార్యదర్శి బాణాల నరేష్, వడ్డెర కుల సంఘం శ్రీను, గంగిరెద్దుల కుల సంఘం బిక్షపతి, పంబాల కుల సంఘం సభ్యులు దేవేందర్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు మొగిళి, సరిత, మానస, ప్రతాప్ , రత్నాకర్, కుమారస్వామి, నాలుగవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.




# పదిహేనవ రోజూ కొనసాగిన నిరసన

- నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు నినాదం

**హనుమకొండ, ఆయుధం:** తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ (TPJAC) పిలుపు మేరకు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను SHAKTIలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, హనుమకొండ వద్ద TPJAC వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం 15వ రోజూ లంచ్ విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, చేతిలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది "పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి - SHAKTIలో విలీనాన్ని నిలిపివేయాలి" అంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ ప్రత్యేకతను, స్వయంప్రతిపత్తిని కాపాడాలని, విలీన ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని TPJAC వరంగల్ యూనిట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య, విద్యార్థుల భవిష్యత్తు మరియు సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# మహారాష్ట్రలో జీపు బోల్తా..
## తెలంగాణకు చెందిన నలుగురి మృతి

**జాతీయం, ఆయుధం:** మహారాష్ట్రలో జీపు బోల్తా పడిన ఘటనలో నలుగురు నిర్మల్ జిల్లా వాసులు మృతిచెందారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండల సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామం తౌటాంబలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో మరికొందరికి గాయాలు అయ్యాయి. ఘటనాస్థలంలోనే ముగ్గురు చనిపోగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురిని కుబీర్ మండలం పార్డి (బి) గ్రామానికి చెందిన తులసీరామ్, గంగన్న, గంగాబాయిగా గుర్తించారు. శ్రావణ సోమవారం కావడంతో వీరంతా ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని శివాలయానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మహారాష్ట్రలోని సాసర్ కొండ జలపాతం చూసి వస్తుండగా వీరి జీపు బోల్తా పడింది. క్షతగాత్రులను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# బీఆర్ఎస్ సమరభేరిని విజయవంతం చేద్దాం

- 6 గ్యారెంటీలు, 420 హామీల కాంగ్రెస్ బూటకపు పాలనను నిలదీద్దాం!
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




**హనుమకొండ, ఆయుధం:** కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ చేసిన మోసాల పై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట చేపట్టాలి అని అన్నారు. వారం రోజుల పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. 420 హామీల మోసంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వెయ్యి రోజులైనా ఇప్పటివరకు నెరవేరని హామీల పై ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా కాంగ్రెస్ హామీల వైఫల్యం,అవినీతిని ఎండగట్టి విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులకు సూచించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి... వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి...తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజులు నిండుతున్న సందర్భంగా ఆ పార్టీ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు సమాజంలోని అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున వినూత్నంగా తీసుకెళ్లేందుకు సిద్ధమవ్వాలి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో చేసిన మోసాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి వర్గానికి చేరేలా ఈ వారం రోజుల కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆయా వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల తాలూకు బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ 1000 రోజుల్లో ప్రభుత్వం ఎన్ని రంగాల్లో వైఫల్యం చెందిందో, ఎన్ని రంగాల్లో అట్టర్‌ఫ్లాప్ పరిపాలన సాగించిందో ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు, లీగల్ సెల్ బాధ్యులు, మహిళా డివిజన్ ప్రెసిడెంట్లు, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలిచ్చి ఇందిరమ్మ
# ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య




**వరంగల్, ఆయుధం:** వరంగల్ నగరంలోని ప్రభుత్వ స్థలాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏకశిలా పార్కు నుండి ప్రదర్శనగా కలెక్టర్ ఆఫీసు వద్దకు వచ్చి అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు అధ్యక్షతన జరిగిన ధర్నా లో నాగయ్య మాట్లాడుతూ పేదలకు పట్టాలు ఇస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినట్లే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వలేదని ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. ఇక్కడ తూర్పు నియోజకవర్గంలో పేదల ఓట్లతో గెలుపొందిన మంత్రిగారు కొండా సురేఖ, ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ కూడా పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు నగరంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి అవుతున్న కూడా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులను అరికట్టలేదని పేద ప్రజలను మాత్రం గుడిసెలు తీసివేయడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత అనేకసార్లు అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువచ్చినా కూడా చీమకుట్టినట్లు కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఇట్లాగే ఉంటే భవిష్యత్తులో ఈ ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ నగరంలో 30 సెంటర్లలో సుమారు 20వేల మంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వీరందరూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ పేద వర్గాలకు చెందిన వారని వెంటనే వారికి పట్టాలు ఇచ్చి ఇందిర మైండ్లో నిర్మించాలని గుడిసె సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గుడిసెలలో మంచినీరు రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు తదితర సమస్యలు తీర్చాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలు పెన్షన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఉచిత విద్యుత్తు తదితర హామీలన్నీ అమలు చేయాలని లేనిచో జిల్లా వ్యాప్తంగా భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా లో వరంగల్ నగరంలోని కాశిబుగ్గ ఏరియా, ఖిలా వరంగల్ ఏరియా, రామన్నపేట ఏరియా నుండి వేలాదిమంది గుడిసె వాసులు పాల్గొనగా జిల్లా కమిటీ సభ్యులు నళిగంటి రత్నమాల, ఆరూరి కుమార్, ఎండి బషీర్, వల దాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, జక్కలుద్ది నాయకులు రామ సందీప్, ఇమ్మడి శ్రీను, తూర్పాటి కవిత, మల్లు స్వరాజ్యం నగర్ నాయకులు గున్నాల ప్రభాకర్, ఉపేందర్, వాణి, రామన్నపేట నాయకులు శివ, విజయ, శ్రీను, రమేష్, కాశిబుగ్గ నాయకులు రవీందర్, లక్ష్మి, జానీ, తాళ్ల పెల్లి స్వామి, ఖిలా వరంగల్ నాయకులు భవాని, ఉదయ్, కృష్ణ తదితర నాయకులు గుడిసె వాసులు వేలాది మంది పాల్గొని అనంతరం అడిషనల్ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు.

# కేసీఆర్
## రాజీనామా చేయాలి

- ఆయనకు ఇప్పటివరకు రూ.21 కోట్ల ఖర్చు
- వెయ్యి రోజులు ఫాంహౌస్‌లో ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా?
- రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా అభివృద్ధి చేస్తున్నాం
- మూసీపై వంతెన ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆయుధం:** రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. "అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయింది? మేం రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలో మీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలి.

హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదు.

మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలి. అని సీఎం అన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

- పెండింగ్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి
- బల్దియా కమిషనర్ వెంకన్న



**వరంగల్, ఆయుధం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యమని, దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా, సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై విభాగాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్.. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే బల్దియా ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం - 72 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్ బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంచార జాతులకు సానుభూతి కాదు..
# సమాన గౌరవం, అవకాశాలు కావాలి




- ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించాలి: చిప్ప వెంకటేశ్వర్లు నేత

**వరంగల్, ఆయుధం:** సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల పట్ల కేవలం సానుభూతి చూపించడం కాకుండా, వారికి సమాన గౌరవం, సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన సామాజిక న్యాయమని శ్రమశక్తి అవార్డు గ్రహీత, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల విముక్తి దినోత్సవం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చిప్ప వెంకటేశ్వర్లు నేత మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. "సంచార జాతులకు కావాల్సింది సానుభూతి కాదు.. సమాజంలో గౌరవంగా జీవించే హక్కు. విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో వారికి తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుంది" అని వెంకటేశ్వర్లు నేత పేర్కొన్నారు.

తరతరాలుగా సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల వృత్తులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. వృత్తిదారులకు పక్కా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు 'వర్క్ షెడ్ కమ్ హౌస్' పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ఒకే ప్రదేశంలో నివాసం, వృత్తి నిర్వహణకు అవసరమైన సదుపాయం కల్పిస్తే వేలాది వృత్తిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ కుల సంఘాల నాయకులు, మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ప్రతినిధులు, సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌రెడ్డికి నా ఉసురు తగులుతుంది: కవిత



**నిజామాబాద్, ఆయుధం:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పూ చేయకున్నా తిహాడ్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిదే మొదటి పాత్ర అని దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. "హరీశ్‌రావునో, సంతోష్‌రావునో క్షమిస్తానేమో గానీ.. ప్రశాంత్‌రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా ఉసురు తగులుతుంది. ప్రశాంత్‌రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే.. ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్‌రెడ్డితో సంప్రదింపులు చేశారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్‌రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్లు ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పు చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ సేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు. కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు" అని కవిత చెప్పారు.



Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695